మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

జోగిపేటలో నిరసనలో బీఆర్ఎస్ నాయకులు

అందోల్, మార్చి 14 : మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు శుక్రవారం జోగిపేట హన్‌మాన్ చౌరస్తాలో మాజీ ఏఎంసీ చైర్మన్ నాగభూషణం పార్టీ శ్రేణులతో కలిసి ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని మండిపడ్డారు. ఇష్టారీతిన ప్రభుత్వాన్ని నడుపుతాం.. ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తాం అనే రీతిలో పాలన సాగుతున్నదని ఇది మంచి పద్ధతి కాదన్నారు. జగదీశ్‌రెడ్డిపై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ శంకరయ్య, నాయకులు దుర్గేశ్, ఖాజాపాషా, సత్యం, పరిపూర్ణం, లక్ష్మణ్, ఖలీల్, రఫీక్, బబ్లూ, మొగులయ్య, మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే

ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, మార్చి 14 : రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం కల్హేర్ మండల పరిధిలోని కృష్ణాపూర్‌లోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, తనయుడు రోషన్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు అలీ, నాయకులు పండరి, రాములు, శ్రీనివాస్‌గౌడ్, పీరయ్య, చంద్రప్ప స్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

ముద్దాయిపేటలో..

పుల్కల్, మార్చి 14 : మండల పరిధిలోని ముద్దాయిపేటలో మాజీ సర్పంచ్, ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమల్ రెడ్డి శుక్రవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కులమతాల కతీతంగా పండుగలు జరుపు కోవడం సంతోషంగా ఉందని కమల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిజర్ పాషా, సలీం పాషా, జాకీర్ పాషా, పాషా పటేల్, మక్బూల్ పటేల్, అలీ ముద్దీన్, జావీద్ పాషా, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో న్యాయవాదులు

పుల్కల్ : హోలీ సంబురాల్లో పాల్గొన్నా యువత

మునిపల్లి : బుసారెడ్డిపల్లిలో హోలీ ఆడుతున్న చిన్నారులు

హోలీ సంబురాల్లో కలెక్టర్

హోలీ సంబురాల్లో పాల్గొన్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 14: హోలీ సంబురాల్లో కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొన్నారు. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తంగిలో గంజాయి చాకెట్లు పట్టివేత

పటాన్‌చెరు, మార్చి 14 : ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద ఓ ఇంట్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న వ్యక్తిని మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం ముత్తంగిలో ఒక ఇంట్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి 84 గంజాయి (465 గ్రాములు) స్వాధీనం చేసుకున్నారు. వాటిని అమ్ముతున్న నితీశ్ కుమార్(25)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఔటర్‌రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న సిల్వర్ బావర్చి హోటల్‌లో రాత్రి వేళల్లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం బీహారులో తక్కువ ధరకు గంజాయి చాక్లెట్లు కొని ముత్తంగిలో అమ్ముతున్నాడు. ఈ మేరకు అధికారులు అతడిని అరెస్టు చేసి సంగారెడ్డి కోర్టుకు తరలించారు.

నిందితుడితో అధికారులు

తగ్గిన జొన్నసాగు

పండుల బెడదతో రైతుల ఇబ్బందులు

న్యాల్‌కల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామ శివారులో సాగు చేసిన జొన్న పంట

జహీరాబాద్, మార్చి 14: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ రైతులు విభిన్న పంటలు సాగుచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ప్రాంతంలో చెరుకు, చిరుధాన్యాలు, అల్లం, ఆలుగడ్డ, కూరగాయలు, పప్పుదినుసులు, పత్తి తదితర పంటలు ఎక్కువగా సాగుచేస్తుంటారు. ఈ యాసంగిలో జహీరాబాద్ నియోజకవర్గంలో 4 వేల ఎకరాల్లో రైతులు జొన్న సాగుచేశారు. అడవి పందుల బెడదతో గతంతో పోలిస్తే ఈసారి జొన్న సాగు ఈ ప్రాంతంలో తగ్గింది. జొన్న పంట ఒకప్పుడు తెలంగాణలో సంప్రదాయ పంట. జొన్న రొట్టె, రాగి సంకటి తెలంగాణ ప్రజలకు ప్రజల ప్రధాన ఆహారంగా ఉండేది. కాలక్రమేణా వరి సాగు పెరిగిపోవడంతో చాలా మంది అన్నం తినేందుకు మొగ్గు చూపడంతో జొన్న సాగుపై ప్రభావం పడింది. అప్పట్లో ప్రతి ఇంట్లో జొన్న రొట్టెలు చేసుకొని తినే వారు. కాలానుగుణంగా జొన్న పంటకు డిమాండ్ తగ్గడంతో చాలామంది రైతులు ఇతర పంటల సాగుకు ఆసక్తి చూపారు. కొన్నేళ్లుగా రైతులు వాణిజ్య పంటల సాగుపై మక్కువ చూపడంతో సాంప్రదాయ పంటలు కనుమరుగయ్యే స్థితికి చేరాయి. ప్రజల అవసరాల మేరకు జొన్నల ధరలు లభించకపోవడంతో మార్కెట్‌లో ధరలు పెరిగిపోయాయి. అదే సమయంలో జొన్న రొట్టెలు తినడంతో అధిక లాభాలతో పాటు ఒంట్లో షుగర్ పెరగకుండా చేస్తుందని వైద్యులు సూచిస్తుండడంతో ప్రజలు మళ్లీ రొట్టెలు తినేందుకు ఇష్టపడుతున్నారు. రొట్టెలలో అధిక పీచుపదార్థం ఉండడంతో తేలికగా జీర్ణం అవుతుంది. అన్నంతో పాటు రోజు రొట్టెలను తినడంతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. మార్కెట్‌లో జొన్న రొట్టెలకు మంచి డిమాండ్ ఉండడంతో ఒక్క రొట్టె రూ. 10 నుంచి 15 వరకు విక్రయిస్తున్నారు. గతంలో మార్కెట్‌లో క్వింటాల్ జొన్నలకు రూ.1,000-2,500 వరకు ధర వచ్చేది. ప్రస్తుతం సాగు తగ్గి డిమాండ్ పెరగడంతో క్వింటాలుకు రూ. 4,000 నుంచి 5,000 వరకు మార్కెట్‌లో ధర లభిస్తున్నది.

జొన్నతో తిండిగింజలు, పశుగ్రాసానికి డోకా లేదు..

వర్షాకాలం, యాసంగి సీజన్‌లతో పాటు నీటి వసతి ఉన్న రైతులు జొన్నను సాగుచేసుకోవచ్చు. రైతులు 4,5 తడులతో జొన్న పంటను పండించవచ్చు. 90 రోజుల్లోనే జొన్న పంట చేతికి వస్తుంది. కలుపు నివారణకు పంట సాగు చేసిన వారం రోజుల్లో గడ్డి మందును పిచికారీ చేయాలి. పంటకు తెగుళ్లు సోకే ప్రమాదం తక్కువగా ఉంటుంది. హైబ్రిడ్ జొన్న అయితే ఎకరానికి 10-12 క్వింటాళ్లు, మాములు జొన్న ఎకరానికి 4-5-క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. వేసవి కాలంలో పశువులకు గ్రాసం కొరత ఉండదు. పంట కోతకు వచ్చిన ఆనంతరం చొప్పను కట్టులుగా కట్టి నిల్వచేసుకుని అవసరం బట్టి పశువులకు మేతగా వినియోగించుకోవచ్చు. జొన్న రొట్టెలు తినడంతో ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలన్న అవగాహన పెరగడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వాటికి డిమాండ్ ఉంది.

- భక్షపతి, ఏడీఏ జహీరాబాద్

అమీన్‌పూర్ : మున్సిపల్ పరిధిలో ఓ కాలనీలో హోలీ ఆడుతున్న మహిళలు

సంగారెడ్డి : హోలీ వేడుకల్లో రంగులు వేస్తున్న ఎస్పీ పారితోష్ పంకజ్

కల్హేర్ : హోలీ సంబురాల్లో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, తనయుడు రోషన్‌రెడ్డి

హోలీ సంబురం

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్దా అనే తేడాలేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. రంగులమయంగా గ్రామాలు మారాయి. ఉత్సాహంగా యువకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, మార్చి 14

గుమ్మడిదల: బొంతపల్లి వీరభద్రస్వామిదేవాలయంలో హోలీ సంబురాలు జరుపుకొంటున్న ఆలయకమిటీ ధర్మకర్తలు, గ్రామస్తులు

ఉద్యోగులకు బదిలీలు సహజమే

మాట్లాడుతున్న ఇంజినీర్ విజయ్ కుమార్

జహీరాబాద్, మార్చి 14 : ఉద్యోగ రీత్యా ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ప్రాంతంలో చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని జహీరాబాద్ డివిజన్ ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యనిర్వహక ఇంజినీర్ విజయ్‌కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని మొగుడంపల్లి ఉప కార్యనిర్వహక ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజేశ్వర్ బదిలీల సందర్భంగా శుక్రవారం స్థానిక డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. బదిలీపై వెళ్తున్న ఉదయ్ భాస్కర్, నాగరాజేశ్వర్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈలు రాజలక్ష్మి, జనార్దన్, ఏఈలు రవీందర్, జానకీరాం, శ్రీహరి, అంజయ్య, అయ్యూబ్, వసుధ, జగన్నాథ్, శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రాఘు, జహీర్, నర్సింహులు, ప్రసాద్, నవాజ్, సూపరింటెండెంట్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 స్టేట్ టాపర్‌గా అర్జున్‌రెడ్డి

అర్జున్‌రెడ్డి (ఫైల్)

పాపన్నపేట, మార్చి 14 : గ్రూప్-3 స్టేట్ టాపర్‌గా పాపన్నపేటకు చెందిన అర్జున్‌రెడ్డి అర్హత సాధించాడు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఆయన 339 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించాడు. గ్రూప్-2లో సైతం అర్జున్‌రెడ్డి స్టేట్ 18వ ర్యాంక్ సాధించాడు. ఇంజినీరింగ్ పూర్తిచేసిన అర్జున్‌రెడ్డి హవేళీఘనపూర్‌లో రెవెన్యూ కార్యాయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కలెక్టర్ కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నాడు. వరుసగా ప్రకటించిన ఫలితాల్లో అర్జున్‌రెడ్డి మంచి ప్రతిభను కనబర్చడంపట్ల కుటుంబ సభ్యులు, మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

21న సిద్ధేశ్వరాలయ భూములు కౌలుకు వేలం

కంగ్టి, మార్చి 14 : కంగ్టిలోని శ్రీసిద్ధేశ్వరాలయానికి చెందిన భూములను రెండేండ్ల కౌలు కోసం ఈనెల 21న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శివరుద్రప్ప శుక్రవారం తెలిపారు. సిద్ధేశ్వరాలయానికి చెందిన మీదిఆసామి, కిందిఆసామీ, నడిమిఆసామీ మూడుభాగాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. మూడుభాగాలను వేర్వేరుగా వేలం వేయనున్నామని చెప్పారు. ఈవేలం స్థానిక గణేశ మందిరం ఆవరణలో జరుగుతుందని, వేలంలో పాల్గొనే వారు ముందస్తుగా రూ. 50 వేలు డిపాజిట్ చేయాలని సూచించారు.

పుష్పగిరి పీఠంలో శ్రీగురు చరిత్ర గ్రంథం ఆవిష్కరణ



శ్రీగురు చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరించిన విద్యానంద భారతి స్వామిజీ

రామచంద్రాపురం, మార్చి 14 : ఆధ్యాత్మికవేత్త ఈశ్వరిగారి నరహరి శర్మ రచించిన శ్రీగురు చరిత్ర సంక్షిప్త గ్రంథాన్ని పుష్పగిరి పీఠాధిపతి విద్యానంద భారతి స్వామిజీ శుక్రవారం హైదరాబాద్‌లోని పుష్పగిరి పీఠంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ అనుగ్రభాషణం చేస్తూ దైవాన్ని ఏ రూపంలోనైనా ఏకాగ్రతతో పూజించవచ్చని త్రిమూర్తి స్వరూపమైన దత్తాత్రేయ స్వామివారి గురు చరిత్ర పారాయణం చేసి తరించాలని సూచించారు. కార్యక్రమంలో పుష్పగిరి సంస్థానం అడ్మినిస్ట్రేటివ్ అధికారి పానుగంచి చంద్రమౌళి, దత్త ఉపాసకులు ప్రభాకర్‌శర్మ, పుస్తక ప్రచురణ కూర చిదంబరం, సభ్యులు అష్టకాల రామ్మోహన్, ఈశ్వరిగారి రమణ, డాక్టర్ భవానీ శ్రీమణి, శుభచరణ్, కనకాచారి, శ్రీపాదశర్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : ఆర్సీపురం నాగులపల్లిలో హోలీ వేడుకలో బీఆర్ఎస్ నేత రమేశ్, తదితరులు

డంపింగ్‌యార్డును ఉపసంహరించుకోవాలి

హోలీ జరుపుకోకుండా రిలే నిరాహారదీక్ష చేపట్టిన గ్రామస్తులు

గుమ్మడిదల, మార్చి14 : అత్యంత వైభవంగా నిర్వహించుకునే హోలీ పండుగను ఈగ్రామాల ప్రజలు జరుపుకోలేక డంపింగ్ యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేయాలని రిలే నిరాహారదీక్షలు చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్ఎంసీ చే నిర్మిస్తున్న డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు ఉపసంహరించుకోవాలని చేపట్టిన రిలే నిరాహారదీక్ష నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదల లో శుక్రవారానికి 38వ రోజుకు చేరుకున్నాయి. వెంటనే ఈడంపింగ్‌యార్డును రద్దు చేసి ఇక్కడి గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు జేఏసీ నాయకులు కుమ్మరి ఆంజనేయులు, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, మన్నె రామకృష్ణ, కొరివి సురేశ్, రాజుగౌడ్, గోపర్ధన్‌రెడ్డి, సదానందరెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పోచుగారి మోహన్‌రెడ్డి, సూర్యనారాయణ, రవీందర్‌రెడ్డి, మహిళా రైతు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

హోలీవేళ .. వడ్డిగ్రామంలో విషాదం

వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లి యువకుడి మృతి

శివకుమార్ మృతిచెందిన వ్యవసాయ బావి

జహీరాబాద్, మార్చి 14 : హోలీ వేళ న్యాల్‌కల్ మండలంలోని వడ్డి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. హద్నూర్ పోలీసులు, గ్రామస్తులు కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం హోలీ పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి హోలీ ఆడి స్నానం చేసేందుకు గ్రామ సమీపంలోని శంషోల్లాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందాడు. గ్రామానికి చెందిన గాలప్ప, గాలమ్మ దంపతుల రెండో కుమారుడు శివకుమార్(19) మధ్యాహ్నం వరకు రంగులు చల్లుకొని తన స్నేహితులతో కలిసి స్నానం చేసేందుకు గ్రామ సమీపంలోని శంషోల్లాపూర్‌లోని వ్యవసాయ బావివద్దకు వెళ్లారు. స్నేహితులతో కలిసి బావిలో స్నానం చేస్తుండగా శివకుమార్ నీటిలో మునిగి ప్రాణాలను కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న హద్నూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. గజ ఈతగాళ్లను రప్పించి బావిలో నుంచి శవాన్ని బయటకు తీస్తామని పోలీసులు పేర్కొన్నారు. శివకుమార్ మృతిపై పలు అనుమానాలున్నాయని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మృతుడు శివకుమార్ వెంట వెళ్లిన స్నేహితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హద్నూర్ పోలీసులు పేర్కొన్నారు.

హోలీ సంబురాలో విషాదం

నిందితుడితో అధికారులు

హోలీ సంబురాలో విషాదం

హోలీ శుభాకాంక్షలు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

పటాన్‌చెరు, మార్చి14 : పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు ఆదర్శ్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మెట్టు కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్‌రెడ్డి, సోమిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా హరీశ్‌రావు హోలీ శుభాకాంక్షలు చెప్పారు.

రేపటి నుంచి ఆశం దస్తగిరి దర్గా ఉర్సు

చౌటకూర్, మార్చి 14 : చౌటకూర్‌లో ఆశం దస్తగిరి దర్గా ఉర్సు ఈ నెల 16వ తేదీ నుంచి జరుగుతున్నది. ఇందు కోసం నిర్వాహకుడు అహ్మద్ అలీ ఉర్ఫ్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాలకు అన్నసాగర్ పీఠాధిపతి ఖలీల్ హుస్సేన్, జోగిపేటకు చెందిన పీఠాధిపతి డాక్టర్ రజాక్ అలీ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉదయం 11 గంటలకు ఖవ్వాలీ, గంధం కార్యక్రమాలు నిర్వహించనున్నారని, సాయంత్రం అన్నదాన వితరణ ఉంటుందని దర్గా నిర్వాహకుడు అహ్మద్ అలీ ఉర్ఫ్ తెలిపారు.

తప్పిపోయిన వ్యక్తి మృతదేహం లభ్యం

జహీరాబాద్, మార్చి 14 : ఇంటి నుంచి బయటకు వెళ్లి తప్పిపోయిన యువకుడి మృతదేహం లభ్యమైనట్టు హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ తెలిపారు. వివరాల ప్రకారం.. న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన వడ్డె వెంకట్ (32) ఈనెల 12న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు ఇంటి పరిసరాలతో పాటు పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం హద్నూర్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. శుక్రవారం ఉదయం హద్నూర్ గ్రామ శివారులోని పెద్దచెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు పరిశీలించగా, తప్పిపోయిన వ్యక్తి వడ్డె వెంకట్‌దిగా గుర్తించారు. మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడు వడ్డె వెంకట్ చెరువులో చేపలను పట్టేందుకు తెప్పపై వెళ్లి కాళ్లకు వల చిక్కడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందినట్టు తెలిసింది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

హత్నూర,మార్చి 14 : గుండెపోటుతో యువకుడు మృతిచెందిన సంఘటన హత్నూర మండలం శేర్కాన్‌పల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోటగల్ల శివరామ కృష్ణ(28) గురువారం ఇంట్లో పడుకున్న సమయంలో గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. శివరామకృష్ణ ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా కన్వీనర్‌గా పనిచేయడంతో పాటు సమాజసేవకు తనవంతు కృషిచేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా కొనసాగుతూ గ్రామంలో పార్టీకి ఎంతో సేవచేసినట్లు గుర్తుచేశారు. మృతిపట్ల పలువురు సంతాపం ప్రకటించారు.

ఘనంగా దత్తగిరి మహారాజ్ పాదయాత్ర

పల్లకీ సేవతో తరలివెళ్తున్న స్వాములు, భక్తులు

న్యాల్‌కల్, మార్చి 14 : భక్తిభావం పెంపొందించినప్పుడు సేవా దృక్పథం పెరుగుతుందని ఝరాసంగం మండలం బర్ధీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శుక్రవారం న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి బయలు దేరిన దత్తగిరి మహారాజ్ పాదయాత్ర - పల్లకీసేవకు న్యామతాబాద్, గంగ్వార్, మిర్జాపూర్, ఖలీల్‌పూర్, జహీరాబాద్ మండలంలోని కోత్తూర్, దిడ్గి గ్రామాలకు చెందిన భక్తులు భాజాభజంత్రీలు, భజన కీర్తనల మధ్య స్వాగతం పలికారు. అనంతరం భక్తులు దత్తగిరి మహారాజ్ పల్లకీసేవకు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో బర్ధిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతిపతులు అవదూత గిరి మహారాజ్, న్యామతాబాద్ అశ్రమ పీఠాధిపతి విశ్వగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి అశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.